ఇన్‌స్పెక్టర్ : (దృఢంగా) మధ్యాహ్నం సావిత్రి మృత కళేబరం చూస్తూంటే నాకూ అలాగే అనిపించింది. ఆశాపూరితమైన ఆయువతి నిండు జీవితాన్ని ఇలా ఎవరో ఛిన్నాభిన్నం చేసి ధ్వంసం చేశారు. అని.

[ప్రసాద్ ప్రత్యుత్తరంగా ఎదో మాటయిన జవాబు చెప్పాలనుకున్నట్టు కనబడతాడు. కాని ఎందుచేతనో తగ్గిపోయి రిటాయిన లోపలికి పోతాడు చిరచిరలాడుతూ. వాసు. మోహన్ దిగులుగా ఒకరి నొకరు చూసుకుంటారు.]

**వాసు :** ఒకసారి ఆ ఫోటో చూడవచ్చునా? రంగారావుగారూ?

ఇన్‌స్పెక్టరు : సమయం వచ్చినప్పుడు చూడగలరు,

**వాసు :** ఇప్పుడు చూడకూడదూ?

ఇన్‌స్పెక్టర్ : మీకిదివరకొకసారి చెప్పాను. త్వరలోనే మీకొక అవకాశం యిస్తాను.

**వాసు :** (ఉపేక్షగా) అక్కర్లేదనుకోండి.

**మోహన్ :** (విసుగ్గా) అంతకంతకీ శృతిమించి రాగానపడుతోందే !

ఇన్‌స్పెక్టర్ : నేనూ అదే అనుకుంటున్నాను.

**మోహన్ :** (కలవరంగా) క్షమించండి. తల నొప్పిగావుంది. అనవసరంగా మీకడ్డంవుండడం ఎందుకూ? లోపలికి పోతాను.

**ఇన్‌స్పెక్టర్ :** (అధికారపూర్వకంగా) మీ రిక్కడే వుండడం మంచిది.

**మోహన్ :** ఏ నెందుకు ?

ఇన్‌స్పెక్టర్ : శ్రమ తగ్గించుకున వారవుతారు. ఇప్పుడు బయటికి పోయినా మళ్లీ కొంచెసేపట్లో తిరిగి రావలసివుంటుంది.

**వాసు :** (కోపంపట్టలేక) మీరు చాల ఉసందర్భంగా మాట్లాడుతున్నారు.

ఇన్‌స్పెక్టర్ : మీకలాగే అనిపిస్తుంది!

**వాసు :** రంగారావుగారూ! మేమంతా మర్యాదిగా బ్రతికే పెద్దమనుష్యులం కాని, దగుల్బాజీలు, ఘూనీకోరులం కామీ !

వాసు : ఆ సావిత్రికి యీామె ఏం అపకారం చేసిందండి?
ఇన్‌స్పెక్టర్ : ఆకథచెప్పడం మీావంతు......
సుశీల : నేనా? నామనస్సదోలా ఉంది.... నేను చెప్పలేను!
ఇన్‌స్పెక్టర్ : చెప్పితీరాలి... ఊఁ... కానివ్వండి!

సుశీల : ఆరోజుల్లో ఒకసారి శకుంతల ఇంటికి మద్రాసు వెళ్లాను. అక్కడ సావిత్రి కనిపించింది. చక్కని మనిషి. ఆ ఇద్దరు పిల్లలూ ఆమెను ఒక్కక్షణం విడిచి ఉండేవారు కారు. కాని ఆ ఇంటివాతావరణం మాత్రం పూర్తిగా మారిపోయినట్లని పించింది. ఇంకా ఉపేక్షిస్తే పరిస్థితులు విషమిస్తాయేమోనని పించింది.

ఇన్‌స్పెక్టర్ : ఏం? ఎందుకని? కారణం?
సుశీల : కొన్ని విషయాలు చూాచానక్కడ.
ఇన్‌స్పెక్టరు : ఏవి? విపులంగా చెప్పండి!
సుశీల : మాశకుంతల కొత్తకాపరం రోజులవి. ఒకనాడు శకుంతల భర్త రమేష్ ఆఫీసునుంచి వచ్చి ఇంట్లోకి వెళ్ళకుండానే, తోటలో పిల్లలతో ఆడుకుంటున్న సావిత్రితో మాట్లాడుతూా ఉండిపోయాడు. ఆయన మాటలు వింటూా వుంటే కొంత అనుమానం కలిగింది నాకు....
ఇన్‌స్పెక్టర్ : అది ఆమెతప్పా?
సుశీల : (వ్యథతో) కాదు! అదే నేను మొదట గ్రహించి వుంటే ఇంత ప్రమాదం జరిగేది కాదు. (వాసు తన వంక చూాస్తూా వుండడం చూసి) చాల్లే వాసు, ఏమి టలా నిష్ఠూరంగా చూాస్తావు, నేనేదో అన్యాయిత్యం చేసినట్టు...

వాసు : (తుళ్ళిపడి) నేనలాగన్నానా? నీవేదో చెపుతూాంటే వింటున్నాను. అంతే!
ఇన్‌స్పెక్టర్ : అవన్నీ మీాలోమీారుతరువాత సర్దుకోవచ్చులెండి!... తరువాత ఏం జరిగింది?

సుశీల : తరువాత చెప్పాను రమేష్ ఆవిడ చాలయోగ్యురాలని బాగా చదువుకున్నది, సంస్కారం కలదని (ఇంకా దుఃఖపడుతూ ఉంటుంది.)

మోహన్ : ఎందుకీ విచారంయిప్పుడు అంతాఅయిపోయినతర్వాత !

సుశీల : నీకు తెలియదు మోహన్, నేననుభవించేబాధ. ఇకనాజన్మలో ఎప్పుడూ ఆనందపడను. నేనంటేఎంతో అభిమానం గావున్న రమేష్ యిప్పుడునాతో సరిగామాట్లాడనయినా మాట్లాడడు. యిప్పుడు శకుంతల ఇంటికివెళ్తే అంతా వెలవెల బోతూవుంటుంది వాళ్ళకి నేనేం కీడుచేశాను చెప్పు. నన్ను దోషిగాకట్టారు ! అన్యాయంకదూ ?

ఇన్‌స్పెక్టర్ : సావిత్రి కళేబరం వంక చూస్తుంటే నాకూ అలాగే అనిపించింది. ఆమె కెందు కంత అన్యాయం జరగాలి? అంత యవ్వనంలో ఉన్నదాన్ని, అంత చదువు, సంస్కారంగల దాన్ని లోకం ఎందుకు మృత్యు ముఖంలోకి తోసేసింది? దీని కంతకీ కారణం ఏమిటో తెలుసుకోవా లనే ఇక్కడి కొచ్చాను.... మీ నాన్నగారు టీచరు పనిలోంచి తీసేశారు. మీరు మీ అనుమానాలు, ఈర్ష్యలవల్ల ఇంకోవుద్యోగంలోంచి బైటికి గెంటించారు. ఏ దెలాగున్నా బ్రతుకు తెరువు చూచుకోవాలిగదా! ఈసారి తన పేరు ప్రేమలత అని మార్చుకుని...

వాసు : (త్రుళ్ళిపడి) ఏ మన్నారూ ?

ఇన్‌స్పెక్టర్ : ప్రేమలత......

[వాసు తన కలవరంలోంచి బయట పడడానికి ప్రయత్నిస్తూ లేచి టేబిల్ దగ్గరకు వెళ్ళి, ఒక పుస్తకం తీసి, చదవాలని కాగితాలు తిరగేసి మళ్ళీ పెట్టేస్తాడు. ఇన్‌స్పెక్టరు, సుశీల ఇది గమనిస్తారు.]

ఇన్‌స్పెక్టర్ : (సుశీలతో) మీ నాన్నగా రేరీ ?

సుశీల : లోపలే వుంటారు.

ఇన్‌స్పెక్టర్ : బయటికి వస్తారా ? నేనే లోపలికి వెళ్ళనా ?

అనుకున్నాను. ఆ ఉపకారానికి నేనేమీ బదులుకూడా అపేక్షించలేను.

ఇన్‌స్పెక్టర్ : ఓహో, అలాగా !

సుశీల : అవును కాని, ఆ సంగతి ఆయనతో చెప్పుతావేం ? నేనిక్కడ లేనూ ?

వాసు : నిజమె సుశీ, క్షమించు. అదేమిటోగాని ఆవాళ...

సుశీల : (తెంపుచేసి) అవును. అదేమిటోగాని, ఆవాళమాత్రం మీరాయన గుప్పిట్లో చిక్కుకుపోయినట్లుగా !

ఇన్‌స్పెక్టర్ : ఏలాగయితేనేం – ఆయనతో కొన్నాళ్లు గడిపేరు ! అవునా ?

వాసు : అవును. ఆయనని చూస్తే కనికరం. నేను చేసిన మేలుకి తనకు చేతయినంతవరకు కృతజ్ఞతను చూపాలని, ఆనా మనసు చాల బాధపడేదనుకుంటాను...

ఇన్‌స్పెక్టర్ : కాదామరి ? [illegible] ! [illegible] వుంది. అంతకే విశేషంగా కృతజ్ఞత చూపగలదు పాపం ! ... మీ రామును ప్రేమించారా ?

సుశీల : సరిగ్గా నేను అదే అడగాలనుకుంటున్నాను.

ప్రసాద్ : (కోపంగా) అంతకంతకు శృతిమించుతోంది !

ఇన్‌స్పెక్టర్ : (చురుగ్గా తలెత్తిచూసి) శృతిమించడానికేముంది ? ఈనాటకానికి నాందిపాడింది మీరేకాదూ !

ప్రసాద్ : నాపరిస్థితిలో ఎవరున్నాసరే అలాగే చేసి వుండేవారు. ఇందులో నా బాధ్యతేముంది ! కాని యిప్పుడు నా అమ్మాయిని కూడ ఈ కేసులోకి లాక్కోడం దేనికో [illegible] ?.. [illegible] కేసులా [illegible] !

ఇన్‌స్పెక్టర్ : (వ్యంగ్యంగా) ఏం ? ఎందుకని ? మీ అమ్మాయి [illegible] ?

వెనకే, వెంటాడి బంధించి, అహుతిచేస్తాయి! ఇదిమన యుగ ధర్మం! జ్ఞాపకం ఉంచుకోండి! ... యింతటితో విచారణ అయిపోయిందనుకున్నారేమో! ... ఇంకా వుంది!

(ఒక్క క్షణం వాళ్లందర్నీ పరీక్షగా చూస్తాడు)

నేను మళ్ళీవస్తాను! నమస్తే!

[సూటిగా బయటికి నడచిపోతాడు. అందరూ నిస్త్రాణగా ఆశ్చర్యపోయి చూస్తూ వుంటారు. సుశీల మెల్లగా ఏడుస్తూ వుంటుంది. పద్మావతి ఒక కుర్చీలో కూలబడిపోతుంది. మోహన్ దుఃఖావేశంతో రెండుచేతుల మధ్య తలవంచుకుని విచారిస్తుంటాడు. శివరామప్రసాద్ మాత్రం ప్రశాంతుడై వుంటాడు. కొంచెం ద్వారంవద్దకు వెళ్ళి తలుపు మూసేస్తాడు. వాళ్ళ కేసి విషాదంగా అందరినీ కలియచూస్తాడు. గోడకివున్న అలమరలోనుంచి ఒక గ్లాసు విస్కీ పోసుకుని, గుటుక్కున మింగేసి, అలమర మూసేస్తాడు.]

ప్రసాద్ : (మోహన్ వంక) దీనంతటికీ నీవే కారణం!

మోహన్ : (నిర్లక్ష్యంగా) అయివుండొచ్చు.

ప్రసాద్ : అయివుండడమేమిటి! ఇదేకాని బయట పడిందంటే, వూరంతా ఒక్కసారి గుప్పుమంటుంది! మన ప్రతిష్ట...

మోహన్ : పరవాలేదులెండి!

ప్రసాద్ : నీకు దేనికీ పరవాలేదు! కాని నాకుంది. (విచారంగా) వచ్చే ఎలక్షన్లలో తప్పకుండా గెలుస్తామనుకున్నాను!

మోహన్ : మనలో యింత కుళ్ళున్నప్పుడు ఎలక్షన్లలో గెలిచినమాత్రం ఏం సాధించగలం?

ప్రసాద్ : నీకేం? నీకేమయినా ఖాతరు లేదుగా! పెద్దన్న! నీవు ఖర్మపట్టిన అయిదారువందలు ఎక్కడను వొచ్చాయనుకున్నావ్! ఆడక్లాంతా తిరిగివచ్చేవరకు నీకొక్క వస్తువుండీ యున్నాను! నీ త్రాగటం, పనిమనిషిల్లతో తిరగడం యిక సాగవు!

ప్రసాద్ : (స్థిమిత పడుతూ) మీ యిద్దరికీ మనసు స్థిమితంగా లేక పోతే. యిది మాకు వదిలేసి పొండి... వాడి దుండగం వల్ల అందరం దెబ్బతిన్నాం! ఇప్పుడు వాడి నిజ స్వరూపం తెలిసిందిగదా! ఇంకా కొంచెం జాగ్రత్తగా ఆలోచిస్తే వాడిని బుట్టలో వేసెయ్యొచ్చు!

సుశీల : ఏమి సాధించదల్చారు!

పద్మ : నీ పిచ్చిమాటలు కట్టిపెట్టమని ఎన్నోసార్లు చెప్పాను! ఏమిటికి ఎంతో తెలిసి వినవలసిన వాళ్ళంతా పోయినారు!

మోహన్ : ఇంతవరకు తెలిసిపోయినా ఏమి సాధిస్తాం మనం? ఆ చచ్చి పోయిన సావిత్రిని బ్రతికించగలమా?

సుశీల : అదే మోహన్! మీళ్ళెవ్వరూ ఆ విషయం గ్రహించరు!

మోహన్ : ఆ వచ్చినతను ఎవరయితే నేం! నేను చేసిన ఘోరం నేను చేశాను! అమ్మ చేసిన అపచారం అమ్మ చేసింది. మ నందరం కూడా సావిత్రివల్ల అపరాధులమే! మనందరమూ శిక్షార్హులమే!

వాసు : అయితే నీవనేదేమిటోయ్!

సుశీల : అది కాదు వాసూ! నీవు వెళ్ళిపోయిన తరవాత జరిగినదంతా తెలిస్తేనే కాని నీకు బోధపడదు, విను చెపుతాను. ఆ అమ్మాయి చచ్చి పోయే టప్పటికి ఎనిమిదో నెల గర్భం! దానికి మన మోహనే కారణం. అందే కాదు దొంగతనంగా డబ్బు మోహనే ప్రతినెలా ఆవిడ కిస్తుండేవాడట...

ప్రసాద్ : అదంతా యిప్పుడెందుకు?

సుశీల : ఏం! ఇప్పటికైనా యీకథ తెలియనివ్వండి... ఒక్క డబ్బే కాదు వాసూ, సావిత్రికి జరిగిన ఘోరం ముఖ్యం! ఆమె ఆత్మహత్య చేసుకోడానికి మోహనే కదా కారణం! అదెలా మరచి పోగలం! అదీ కాకుండా ఘాతకంగా చల్లబడనే లేము గదా! మీరిక్కడ కూర్చొని చదరంగపు ఎత్తులు వేస్తుంటే, ప్రాణ మున్న ఎవరికైనా ఎలావుంటుంది చెప్పండి?

